టీబీ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న ఏజెన్సీ అదనపు వైద్యాధికారి కుడిమేత మనోహర్

గర్భిణులకు మెరుగైన వైద్యం అందించాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి10: ప్రభుత్వ దవాఖానకు వచ్చే గర్భిణులకు మెరుగైన వైద్యం అందించాలని ఏజెన్సీ అదనపు వైద్యాధికారి కుడిమేత మనోహర్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. రోజువారీగా ప్రసూతితోపాటు వైద్యం కోసం వస్తున్న గర్భిణుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి గర్భిణులను గుర్తించి వారి ఆరోగ్య పరమైన క్షేమాలు తెలుసుకోవాలన్నారు.

'క్షయ' లక్షణాలపై అవగాహన

క్షయ వ్యాధితోపాటు లక్షణాలపై సోమవారం ముత్నూర్ గ్రామంలో ప్రజలకు ఏజెన్సీ అదనపు వైద్యాధికారి కుడిమేత మనోహర్ అవగాహన కల్పించారు. దగ్గు, జ్వరం, చాతినొప్పి, ఆకలి లేకపోవడం, మేడ వద్ద షోసరస కనుపుల వాపు, రాత్రి పుట నిద్రలో చెమటలు పడటం, దగ్గినప్పుడు రక్తంపడడం, బరువు తగ్గడం వంటివి క్షయ వ్యాధి లక్షణాలు అని చెప్పారు. క్షయవ్యాధి, టీబీ బారినపడిన వారు ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం పొందవచ్చని తెలిపారు. ఇక్కడ వైద్యులు శ్రీకాంత్, పూజిత, సీహెచ్‌వో సందీప్, హెచ్ఈవో రాందేవ్, హెల్త్ సూపర్‌వైజర్ సురేశ్, తదితరులు ఉన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్
- ఖానాపూర్‌టీలో పర్యటన

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 10: పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. స్వచ్ఛ నిర్మల్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖానాపూర్ మున్సిపాలిటీలోని 10వ వార్డులో పర్యటించారు. కాలనీలో పారిశుధ్య పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి, మాట్లాడారు. పారిశుధ్య నిర్వహణపై ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు కాలువలు శుభ్రం చేయడంతోపాటు నిల్వ నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతినగర్ కాలనీలో గల బొడ్డొని కుంటలో మురుగునీటితో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో, ఆయన కుంటను పరిశీలించారు. కుంట సుందరీకరణ, డ్రేనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ తహసీల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ తదితరులు ఉన్నారు.

ఖానాపూర్ రూరల్: కేజీబీవీ పాఠశాలలో పర్యటిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 10: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మస్కాపూర్ గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలను సోమవారం సందర్శించారు. సరుకుల నిల్వగది, వంటగది, తరగతి గదులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి, అందమైన పూలమొక్కలు పెంచాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పది తరగతి విద్యార్థులు సమయపాలన పటిస్తూ, పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. అనంతరం సత్తనపల్లి గ్రామంలో అధికారులతో కలిసి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, డీఈవో రామారావు, సీపీ వో జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

బోథ్: పల్లకీ మోస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

ఆధ్యాత్మికతత గ్రామాల్లో ప్రశాంతత: ఎమ్మెల్యే

బోథ్/భీంపూర్, ఫిబ్రవరి 10: ఆధ్యాత్మికతత గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. బోథ్ మండలం కుచ్లాపూర్ గ్రామంలో శబరిమాత ఆలయ మొదటి వార్షికోత్సవానికి సోమవారం ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచులు చంద్రమోహన్, శ్రీధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. అలాగే భీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో శ్రీ వేంకటేశ్వరస్వామి అలివేలుమంగ కల్యాణోత్సవం, బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను వేదపండితులు ఆశీర్వదించారు. ఇక్కడ రామకృష్ణ మహారాజ్, మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న ఉన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: ఎస్పీ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10: ఫిర్యాదుదారుల అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలని నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల విభాగానికి హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, మాట్లాడారు. ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ఫిర్యాదుల విభాగాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

16సెల్ ఫోన్లు అప్పగింత

ఎదులాపురం, ఫిబ్రవరి 10: ఆదిలాబాద్ వన్ టౌన్ పరిధిలో 9 మంది, జైనథ్ పరిధిలో ఏడుగురు బాధితులకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ సురేందర్‌రావు సెల్‌ఫోన్లు అందజేశారు. బాధితులు ఇటీవల వారి సెల్‌ఫోన్లు పోగొట్టుకోగా, ఠాణాల్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సమాచారం సేకరించి బాధితులకు సెల్‌ఫోన్లు తిరిగి అప్పగించామని ఏఎస్పీ తెలిపారు. ఇక్కడ డీఎస్పీ జీవన్ రెడ్డి, వన్ టౌన్ సీఐ సునీల్‌కుమార్, జైనథ్ ఎస్ఐ పురుషోత్తం ఉన్నారు.

పకడ్బందీగా శానిటేషన్ డ్రైవ్

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 10: శానిటేషన్ డ్రైవ్‌ను ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో రాధిక పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఎంపీవో అమీర్ ఖాన్, జీపీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

దేశీదారు పట్టివేత

జైనథ్, ఫిబ్రవరి 10: బెల్గావ్‌లో 192 దేశీదారు సీసాలను (90ఎంఎల్) ఎస్ఐ వీ పురుషోత్తం ఆధ్వర్యంలో సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బెల్గావ్‌లో మెస్రం పోచ్చీరాం పాన్ షాప్‌పై దాడి చేయగా, రూ.5,184 విలువైన 192 దేశీదారు సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. పోచ్చీరాంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

క్రీడల్లో రాణించాలి

బేల, ఫిబ్రవరి 10: గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని ఎస్ఐ దివ్యభారతి సూచించారు. దహెగావ్‌లో తిరంగా క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, మాజీ సర్పంచ్ రూప్‌రావ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు విఠల్ దావుతడే, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపేశ్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వామన్‌వాంఖడే, కన్య రాజు, బొర్రే శంకర్ ఉన్నారు. అలాగే మాంగ్రుడ్‌లో గ్రామ వీడీసీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- నీటి వృథాను అరికట్టాలి
- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

భైంసాటౌన్: విద్యార్థులతో పాటు నేలపై కూర్చొని పాఠాలు వింటున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

భైంసాటౌన్, ఫిబ్రవరి 10: ప్రతిఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి వృథాను అరికట్టాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. పెండ్‌పల్లి గ్రామంలో సోమవారం ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి అదనపు హాజరై, గ్రామంలోని ప్రధాన వీధుల్లో పారిశుధ్యాన్ని పరిశీలించారు. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని కార్యదర్శికి సూచించారు. నల్లాలు, పైప్‌లైన్ లీకేజీలతో ఏర్పడుతున్న నీటి వృథాను అరికట్టేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే శనివారం తిరిగి గ్రామాన్ని సందర్శించేలోగా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. తర్వాత ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో నేలపై కూర్చొని ఉపాధ్యాయుడు గోపాల్ చెప్పిన పాఠాలను విన్నారు. తర్వాత అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఇక్కడ డీఎల్‌పీవో సుదర్శన్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో మోజం హుస్సేన్, మాజీ సర్పంచ్ రాజేందర్, కార్యదర్శి కవిత, ఏపీవో శివలింగం ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భైంసా, ఫిబ్రవరి 10: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం స్వచ్ఛత హీ సేవలో భాగంగా పట్టణంలోని 4, 6వ వార్డులలో పర్యటించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనీష్ తదితరులు ఉన్నారు.

స్త్రీ పురుషులు సమానమే

కుంటాల, ఫిబ్రవరి 10: సమాజంలో లింగ వివక్ష తగదని, స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనని నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. కల్లూరు కేజీబీవీలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కల్లూరులో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ క్రమంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఇక్కడ ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం, కార్యదర్శి భోజన్న ఉన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

తలమడుగు, ఫిబ్రవరి 10: యువత చదవుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పేర్కొన్నారు. సోమవారం నందిగామలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కాసేపు యువకులతో వాలీబాల్ ఆడారు. అంతకుముందు గ్రామంలో నంది శివాలయం ప్రారంభోత్సవం, శివుడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ఆలయ నిర్మాణ దాతలు ముడుపు దామోదర్ రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆర్ఎంపీలకు గుర్తింపునివ్వాలి

కుంటాల, ఫిబ్రవరి 10: గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఆర్ఎంపీలకు శిక్షణ అందించి, గుర్తింపునివ్వాలని అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు మోహన్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్ఎంపీల సమావేశంలో జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఇక్కడ మండలాధ్యక్షుడు ఆర్ల నవీన్, ఉపాధ్యక్షులు సురేశ్, రమేశ్, శ్రీనివాస్, రవికుమార్, రాజురాయ్, తదితరులు ఉన్నారు.

సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాలి: డీఈవో

మాట్లాడుతున్న డీఈవో రామారావు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10: డిజిటల్ యుగానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాలని డీఈవో రామారావు సూచించారు. సోమవారం నిర్మల్ పట్టణంలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. హైస్కూల్ ఉపాధ్యాయులందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. నేటి కాలంలో డిజిటలైజేషన్ విద్యను అందించడంతో నిర్మల్ జిల్లా ముందుస్థానంలో ఉండాలన్నారు. ఇక్కడ ఏఎంవో నర్సయ్య, ఎంఈవో పరమేశ్వర్, ఏసీజీఈ పద్మ, ఆర్పీలు, తదితరులు ఉన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

బాసర, ఫిబ్రవరి 10: చిలుకూరి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సౌందర్‌రాజన్‌పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని బాసర ఆలయ ప్రధాన, ఉద్యోగ సంఘం అధ్యక్షుడు సంజీవ్ పూజారి, కార్యదర్శి నవీన్‌శర్మ సంజీవ్ పూజారి డిమాండ్ చేశారు. సోమవారం వారు ఆలయంలో విలేకరులతో మాట్లాడారు. చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిపై దాడి హేయమైన చర్య అని, తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు దుండగులను శిక్షించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామన్నారు.

విద్యారంగానికి 20శాతం నిధులు పెంచాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 10: విద్యారంగానికి 20 శాతం నిధులు పెంచాలని తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ కో కన్వీనర్లు డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వృకోధర్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏవోకి వినతి పత్రం అందజేశారు. ఇక్కడ డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు సాయినాథ్, దిలీప్, పీడీఎస్‌యూ జిల్లా నేత కేశవ్, తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దు చేయాలి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10: ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ బిల్లులో మాల ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని, వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ వెంకటస్వామి, మురళీధర్ ఉన్నారు.

కరాటేలో లింగాపూర్ విద్యార్థుల ప్రతిభ

కడెం, ఫిబ్రవరి 10: లింగాపూర్ జడ్పీ పాఠశాల విద్యార్థులు కరాటేలో ఉత్తమ ప్రతిభ చూపి పలు అవార్డులు పొందారు. ఆదివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 4వ ఇంటర్నేషనల్ ఓపెన్ టూ ఆల్ స్టైల్ కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్ న్యూడ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కసుల రక్షిత గోల్డ్‌మెడల్, ఎం సాహిత సిల్వర్ మెడల్ సాధించారు. విద్యార్థులను మాస్టర్ మనోహర్, ఆరీఫ్, విహారి, సిబ్బంది అభినందించారు.

ఇంటింటికీ భగీరథ నీరందించాలి

దిలావర్‌పూర్ ఫిబ్రవరి 10: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాలని ఎంపీవో గోవర్ధన్ సూచించారు. సోమవారం కాల్వతండా, కాల్వ గ్రామాల్లో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన నర్సరీలను పరిశీలించారు. ఇక్కడ జీపీ కార్యదర్శి కిరణ్, కారోబార్, తదితరులు ఉన్నారు.

పిప్పల్ కోటి పాఠశాల సందర్శన

తాంసి, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా సోమవారం భీంపూర్ మండలం పిప్పల్ కోటి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపకులు తిరుపతిరెడ్డి, అశోక్, మల్లేశ్, ప్రవీణ్ ఉన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

భీంపూర్, ఫిబ్రవరి10: పిప్పల్‌కోటి పంచాయతీలో సోమవారం మనపల్లె స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సామాజిక గ్రంథాలయాన్ని ప్రారంభించారు. విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంఈవో శ్యాంసుందర్ తెలిపారు. ఇక్కడ సంస్థ వ్యవస్థాపకుడు నర్సింగ్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది కేమ శ్రీకాంత్, డాక్టర్ కళ్లెం వెంకట్‌రెడ్డి, నాయకులు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, మల్లేశ్, తదితరులు ఉన్నారు.

అన్వేషణ పోటీల్లో మెరిసిన విద్యార్థులు

బాసర, ఫిబ్రవరి 10: ప్రతిష్టాత్మక అన్వేషణ పోటీల్లో బాసర ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు వీసీ గోవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలోవిద్యార్థులు సోలార్ ఈడు వీల్స్ అనే ప్రాజెక్టు 2వ పురస్కారం గెలుచుకున్నట్లు తెలిపారు. ఇక్కడ ఏవో రణదీర్ సాగి, ఈ సెల్ కన్వీనర్ డా రాకేశ్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులతోనే వికసిత్ భారత్

మాట్లాడుతున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి, 10: విద్యార్థులతోనే వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరుతుందని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ పట్టణంలోని విజయ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2047నాటికి ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా భారత్ కావాలంటే విద్యార్థులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఇక్కడ బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, ట్రస్మా అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, చంద్రాగౌడ్, పాఠశాల యాజమాన్యం ఆడెపు సుధాకర్, ఆమెడ కిషన్, మంచినాల నాగభూషణం, మోహన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఏడీఏతోపాటు ఈఈ సివిల్ ఇంజినీర్‌ను సన్మానిస్తున్న నాయకులు, గ్రామస్తులు

విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి 10: రానున్న వేసవికాలం దృష్ట్యా విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఈఈ సివిల్ ఇంజినీర్ జనార్దన్‌రావు వినియోగదారులకు సూచించారు. రేవోజీపేటలో ప్రజలకు విద్యుత్ వాడకం, భద్రతపై అవగాహన కల్పించి, మాట్లాడారు. విద్యుత్‌ను వృథా చేస్తే భవిష్యత్ తరాలకు అంధకారాన్ని మిగిల్చిన వాళ్లమవుతామని తెలిపారు. విద్యుత్ పొదుపుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఈఈ సివిల్ ఇంజినీర్ జనార్దన్‌రావు, ఏడీఏ శ్రీనివాస్‌ను సన్మానించారు. ఇక్కడ విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది, నాయకులు ఉన్నారు.

తులసీ కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న మౌనిశ్‌రెడ్డి

క్రీడాకారిణికి సన్మానం

జైనథ్, ఫిబ్రవరి 10: రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-19 నేషనల్ క్రికెట్ పోటీలకు కరంజి గ్రామానికి చెందిన తులసీ ఎంపికైంది. ఈ క్రమంలో జిల్లా సామాజిక కార్యకర్త ముడుపు మౌనిశ్‌రెడ్డి సోమవారం క్రీడాకారిణి తులసీతోపాటు ఆమె తల్లిదండ్రులను సన్మానించారు. ఇక్కడ గ్రామ పెద్దలు రాంరెడ్డి, నర్సింగ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు రతన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10: పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరమవుతాయని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్మల్ పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రం చేయించారు.ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్, మెప్మా పీడీ సుభాష్, తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

కడెం, ఫిబ్రవరి 10: మండలకేంద్రంలో డీఆర్డీవో విజయక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంలో రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం కన్నాపూర్, కొండుకూర్, పాండ్వాపూర్ గ్రామాల్లోని నర్సరీలను డీఆర్డీవో పరిశీలించారు. ఇక్కడ ఏపీవో జయదేవ్, జీపీ కార్యదర్శి మునురుల్ హసన్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జీ), ఫిబ్రవరి10: నర్సాపూర్(జీ), రాంపూర్, టెంబుర్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, పరిశుభ్రత, పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. వీధుల్లో ఇరువైపులా ఉన్న చెత్తను ప్రత్యేకాధికారి అంజి ప్రసాద్ సోమవారం శుభ్రం చేయించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని నర్సరీలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇక్కడ ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో తిరుపతి రెడ్డి, జీపీ కార్యదర్శులు నవనీత్ కుమార్, శైలజ, కైలాస్ ఉన్నారు.

కడెం: మండల కేంద్రంలో రోడ్డు శుభ్రం చేస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి, అధికారులు

ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న అధికారి శ్రీధర్

పొగాకు రహితానికి కృషి చేయాలి

ఎదులాపురం, ఫిబ్రవరి10: పొగాకు రహిత విద్యా సంస్థల గుర్తింపునకు అందరూ కృషి చేయాలని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి మెట్‌పెల్లివార్ శ్రీధర్ పేర్కొన్నారు. పొగాకు రహిత విద్యాసంస్థల గుర్తింపులో భాగంగా సోమవారం ఆయన పట్టణంలో పలు విద్యా సంస్థలను పరిశీలించారు. గెజిటెడ్ నంబర్ 2 పాఠశాలతోపాటు ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో హెచ్ఎం, ప్రిన్సిపాల్‌తో సమావేశం నిర్వహించారు. ఇక్కడ శానిటరి ఇన్‌స్పెక్టర్ నరేందర్, పొగాకు నియంత్రణ విభాగం సైకాలజిస్ట్ శ్రీకాంత్, నేషనల్ వర్కర్ చిరంజీవి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అతిక్‌బేగం తదితరులు ఉన్నారు.

రూ.8లక్షలు చోరీ

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి10: మండల కేంద్రంలోని భీంనగర్‌కు చెందిన సూర వెంకటి కూలినాలి చేసి రూ.8లక్షలు ఇంట్లోని ఇనుపబాక్స్‌లో భద్రంగా దాచి ఉంచాడు. ఆదివారం డబ్బులు అవసరం ఉంటే, ఆ ఇనుప బాక్స్‌ను తెరిచిచూడగా రూ.8లక్షలు లేకపోవడంతో ఓ పార్టీ నేతతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై ఎస్ఐ దుబ్బాక సునీల్‌ను సంప్రదించగా, పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు రాలేదని, బాధితులు తెలిపిన సమాచారం ప్రకారం సోమవారం భీంనగర్‌లోని వెంకటి నివాసాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఓటరు జాబితా విడుదల

ఇచ్చోడ, ఫిబ్రవరి 10: స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీల ముసాయిదా ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డుపై అంటించారు. 13ఎంపీటీసీ స్థానాలకు గానూ పురుషులు 17,172, మహిళలు 18,150, ఇతరులు 1 కలిపి మొత్తం 45,323 ఓటర్లు ఉన్నారని ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. ఏమైనా అభ్యంతరాలుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇక్కడ ఎంపీవో సత్యానంద్, టైపిస్ట్ రఘువేంద్ర, సిబ్బంది ఉన్నారు.

భీంపూర్, ఫిబ్రవరి10: మండల పరిషత్‌లో సోమవారం ఎంపీడీవో గోపాలకృష్ణరెడ్డి ఎంపీటీసీ నియోజకవర్గాలకు సంబంధించి తాజా ఓటరు జాబితా ప్రదర్శించారు. ఈ జాబితాలు జీపీలలో కూడా అందుబాటులో ఉంచనున్నారు. ఇక్కడ అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నార్నూర్, ఫిబ్రవరి10: మండలంలోని మాన్కాపూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాల లో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ ఆరోగ్య విస్తర్ణాధికారి తులసీదాస్, పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్, హెచ్ఎం దుర్వాదేవ్‌షా, సిబ్బంది రవీందర్, ఈశ్వర్‌నాయక్, రాధ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

భైంసా, ఫిబ్రవరి10: కుభీర్ మండలం లింగి గ్రామానికి చెందిన కాసర్కర్ నాగేందర్(36) సోమవారం భైంసా వైపు నుంచి బైక్‌పై గ్రామానికి వెళ్తుండగా పట్టణంలోని నాగదేవుడి ఆలయ సమీపంలో బొలెరో వాహనం ఢీకొంది. దీంతో నాగేందర్ మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘర్షణలకు కారణమైన ఒకరి అరెస్ట్

ఎదులాపురం, ఫిబ్రవరి 10: పట్టణంలోనే చిల్కూరి లక్ష్మీనగర్‌లో మూడు కొనసాగుతున్న ఘర్షణలకు కారణమైన ఎస్‌డి జుబేర్‌ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావు తెలిపారు. ఆ కాలనీలో ఆర్ఎంపీగా వృత్తి చేసుకుంటున్న మహమ్మద్ షమీతో విభేదించి తరచుగా గొడవలు సృష్టించడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొన్నది. దీంతో కాలనీవాసులు జిల్లా పోలీసు అధికారులు కలిసి ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు నిందితుడిని కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు సీఐ సీహెచ్ కరుణాకర్‌రావు తెలిపారు.

అడవి పంది దాడిలో రైతు మృతి

ఎదులాపురం, ఫిబ్రవరి 10: అడవి పంది దాడిలో మహారాష్ట్రకు చెందిన రైతు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు టూ టౌన్ ఎస్ఐ విష్ణుప్రకాష్ తెలిపారు. ఆదివారం మహారాష్ట్రలోని కిన్వట్ తాలూకా లక్కడ్‌పోడు గ్రామానికి చెందిన ఏ అంకుష్ (57) రైతు పంట చెనుకు నీళ్ల ఇవ్వడానికి వెళ్లారు. రైతుపై అడవి పంది దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. కుటుంబీకులు కిన్వట్ దవాఖానకు తీసుకెళ్లగా, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జీసీసీ గోదాం పరిశీలన

ఉట్నూర్, ఫిబ్రవరి10: అగ్నికి ఆహుతి అయిన జీసీసీ గోదాంను చైర్మన్ కోట్నాక్ తిరుపతి సోమవారం పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు రూ.25లక్షల నష్టం వాటిల్లిందని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జీసీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న డీఆర్ డిపోల సప్లయి కోసం గోనే సంచులు కొనుగోలు చేసి ఉంచామని అవి అగ్నికి ఆహుతి అయ్యాయని అధికారులు వివరించారు.

తిర్‌పెల్లికి బస్సు సేవలు ప్రారంభం

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 10: తిర్‌పెల్లి గ్రామానికి సోమవారం నుంచి ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభమయ్యాయి. కొన్ని సంవత్సరాలుగా తిర్‌పెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు రెండు కిలోమీటర్ల దూరం నడిచివచ్చి నిర్మల్‌కు వెళ్లేవారు. గ్రామస్తులు తమకు బస్సు కావాలని ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించడంతో సోమవారం నుంచి ఆర్టీసీ సేవలను ప్రారంభించగా, గ్రామస్తులు సంబురపడ్డారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళలో గుమ్మిర్యాల వెళ్తున్న ఆర్టీసీ బస్సు తిర్‌పెల్లి మీదుగా నడుపుతున్నట్లు ఆర్టీసీ సిబ్బంది తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

BY THIS DEED I, THE UNDER SIGNED GOVERDHAN S/O. GANGAIAH, R/O. H.NO. 1-68/1, VILL:GUTHPALA, MDL: NEREDIGONDA, DIST. ADILABAD. TELANGANA 504323, HAVE CHANGED MY NAME TO GOVERDHAN KONDA S/O. GANGAIAH FOR ALL FUTURE PURPOSE.

PASSPORT MISSING

నేను ఇందూర్ నర్సయ్య తండ్రి: ఇందూర్ బక్కన్న ని॥ ఇ.నెం. 2-83, గ్రా॥కూచన్‌పల్లి, మం॥ సోన్ నా యొక్క పాస్‌పోర్ట్ నెం. P5061414 తేది: 21-01-2025 రోజున కూచన్‌పల్లి గ్రామము నుండి నిర్మల్‌కు బస్సులో ప్రయాణిస్తుండగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు సంప్రదించు సెల్ 9441013407

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.